

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

విశాఖపట్నంలో
గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్
ఏర్పాటు చేయాలని సంస్థ ఉన్నతాధికారులకు మంత్రి లోకేష్ వినతి
7

ఏపీలో పెట్టుబడులకు ఇదే అదును
ఇండియాస్పోరా, యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి లోకేష్
7

# రూ.10వేల కోట్లతో పరిశ్రమ



- మూలపేట పోర్టు ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారవ్వాలి..
- టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు
- మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి..
- కట్టెపొయ్యి కష్టాలు తీర్చడానికే.. దీపం పథకం
- అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు
- ఇసుక అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- మద్యం బెల్ట్‌షాపులు పెడితే.. బెల్ట్ తీస్తా
- ఈదుపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- దీపం-2 పథకం లాంఛనంగా ప్రారంభం
- లబ్దిదారులకు స్వయంగా పింఛను అందించిన సీఎం

3లో



గ్యాస్ ఇవ్వడమే కాదు..

## టీ కూడా చేసిచ్చిన సీఎం!

- ఈదుపురంలో ముఖ్యమంత్రిని చూసిన మురిసిన జనం
- దీపం లబ్దిదారు శాంతమ్మ ఇంట్లో టీ తయారు చేసిన సీఎం
- ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ ప్రారంభించిన చంద్రబాబు
- ఇచ్ఛాపురంలో కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేల ఘనస్వాగతం

2లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్




తన తల్లిపడిన కట్టెపొయ్యి కష్టం రాష్ట్రంలోని మరేతల్లీ పడకూడదన్న ఉద్దేశంతో చంద్రన్న 'దీపం' పథకం తెస్తే.. డబ్బు కోసం తల్లి కడుపుమీదే తన్నిన జలగన్న విషపుత్రిక మనస్సాక్షిని చంపుకుని -పథకంలో భారీ మోసమంటూ బుదరవార్తలు రాయడం సిగ్గుచేటు.

## చంద్రబాబు పేరే పెద్ద బ్రాండ్

- ఆ పేరు చెప్పగానే దిగ్గజ కంపెనీల రెడ్‌కార్పెట్ స్వాగతం
- ఆ బ్రాండ్‌తోనే ఫార్చూన్ 500 కంపెనీలతో చర్చలు జరిపా
- తెలుగువాడి ఆత్మగౌరవం ఎన్టీఆర్
- ఆయన ఆశయాలతో ముందుకెళ్తాం
- ఏపీలో పెట్టుబడులు పెట్టండి... మీకు అండగా నిలిచే బాధ్యత నాది
- అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి నారా లోకేష్ పిలుపు

5లో



రాష్ట్రంలో 'దీపం' అర్హులు

## కోటి 55 లక్షలు

- నర్సీపట్నంలో పథకం ప్రారంభ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వాలంటీర్ల సాయం లేకుండానే పింఛన్ల పంపిణీ ఒక్కరోజులోనే 98 శాతం పూర్తి
- నాలుగు నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రూ.41 కోట్లు

12



ఎద్దేమంటే తెద్దేమంటు
ఎన్నాళ్లని.. ఏడుపులు!
సంక్షేమం ఓర్వలేవు
వీడ పేడ పురుగులు!!

ఉచిత గ్యాసు పథకంపై
ఉసిగొల్పుతు రాతలు..!
మన'స్సాక్షి' మర్చిపోయె
విషపుత్రిక కథనాలు!!

ఐదేళ్లుగా అలుపులేని
దోపిడీలు సాగెకదా..!
ఇకనైనా అడ్డుపడకు
బాగుపడును నిరుపేద!!

కట్టెపొయ్యి కష్టాలను
తీర్చెగదా.. చంద్రన్న!
కడుపుమీద తన్నగలడు
తల్లినైన.. జలగన్న!!

-మహాదేవ

## త్వరలోనే రెడ్‌బుక్ మూడో చాప్టర్

- దాని అమల్లో తగ్గేదే లేదు
- తప్పుచేసిన వారిని వదలబోం
- టీడీపీ క్యాడర్‌ను ఇబ్బంది పెట్టిన వారికి సినిమా చూపించే బాధ్యత నాది
- ఎన్ఆర్ఐలు కూడా సైకో బాధితులే
- అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో లోకేష్ స్పష్టీకరణ

6లో



## ఇది మంచి ప్రభుత్వమే.. మెతక ప్రభుత్వం మాత్రం కాదు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ
- రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ
- కాపాడేందుకు వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలో కార్యాచరణ
- కబ్జాల చెరలో సుమారు 60 వేల ఎకరాల భూములు
- వాటిని గుర్తించి, పరిరక్షణకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- అధికారులకు పవన్ కళ్యాణ్ ఆదేశం

8

## సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లు

- నేడు సీఎం చంద్రబాబు చేతులమీదుగా పనులు
- విజయనగరం జిల్లాలో లాంఛనంగా ప్రారంభం
- రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి

10



# గ్యాస్ ఇవ్వడమే కాదు..
# టీ కూడా చేసిచ్చిన సీఎం!



- ఈదుపురంలో ముఖ్యమంత్రిని చూసిన మురిసిన జనం
- దీపం లబ్ధిదారు శాంతమ్మ ఇంట్లో టీ తయారు చేసిన సీఎం
- ఏడాదికి మూడు సిలిండర్లు పంపిణీ ప్రారంభించిన చంద్రబాబు
- ఇచ్ఛాపురంలో కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేల ఘనస్వాగతం



శ్రీకాకుళం/ ఇచ్ఛాపురం (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారు. మధ్యాహ్నం 12.45 నిమిషాలకు హెలికాప్టర్లో ఈదుపురం చేరుకున్నారు. అక్కడ సుమారు అరగంటపైన సీనియర్ నాయకులతో సమీక్ష జరిపారు. అనంతరం రోడ్డుమార్గం గుండా కిలోమీటర్ దూరంలోని ఈదుపురం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ గ్యాస్ సిలిండర్ల వాహనాలకు జెండా ఊపి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం దీపం పథకం లబ్ధిదారురాలైన అంబటి శాంతమ్మ గృహానికి చేరుకుని, ఆమెకు తొలి సిలిండర్‌ను పంపిణీ చేశారు. అనంతరం కుశల ప్రశ్నలు వేసి, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ పాలనపై అభిప్రాయం తెలుసుకున్నారు. శాంతమ్మ ఇంట్లో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే టీ తయారు చేసి వారితో టీ తాగుతూ అభివృద్ధి పాలనపై ఆరా తీశారు. ఆయన చేతులతోనే గ్యాస్ వెలిగించి, గిన్నె పెట్టి పాలను అందులో కాచి, టీ పొడి, పంచదార వేసి, గరిటతో కలియతిప్పి స్వయంగా చంద్రబాబు టీ తయారు చేయడంతో శాంతమ్మ కుటుంబం, కార్యక్రమానికి హాజరైన వారు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయ్యారు.

ప్రభుత్వం ఏర్పడిన 143 రోజులుగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపట్ల సీఎం చంద్రబాబు పలువురినుంచి అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం అక్కడ నుంచి ఒంటరి మహిళ లబ్ధిదారు బలిజేపల్లి జానకి గృహానికి చేరుకొని ఆమెకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.4 వేలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అందించారు. ఆమెతో మాట్లాడుతూ కుటుంబ వ్యవహారాలు, ఆర్థిక సామాజిక పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. జానికి కుటుంబ ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. ఒంటరి మహిళ పింఛన్‌వల్ల తనలాంటి లక్షలాదిమందికి ఎంతో మేలు జరుగుతుందని జానకి ఆర్ధ్రత నిండిన కళ్లతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ముఖ్యమంత్రి తన ఇంటికి రావడంపట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి కష్టం కలిగినా తాను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదుకుంటారని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

దీపం పథకం ప్రారంభోత్సవంలో భాగంగా అంతకు మునుపు ఈదుపురం హెలిప్యాడ్ వద్దకు షెడ్యూల్ ప్రకారమే 12.45 సమయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు -అధికార యంత్రాంగం ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేసింది. ఈ దఫా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చిన చంద్రబాబుకు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో ఎం కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కూన రవికుమార్, గౌతు శిరీష, ఎన్ ఈశ్వరరావు, పలువురు కూటమి నాయకులు పూల బొకేలను ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన టెంట్‌వద్ద కాసేపు నాయకులు అధికారులతో ముఖ్యమంత్రి ముచ్చటించి.. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు.





చైతన్యరథం

# రూ.10వేల కోట్లతో పరిశ్రమ

- మూలపేట పోర్టు ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి
- ఇంటికో పారిశ్రామికవేత్త తయారవ్వాలి..
- టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు
- మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి..
- కట్టెపొయ్యి కష్టాలు తీర్చడానికే.. దీపం పథకం
- అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు
- ఇసుక అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- మద్యం బెల్ట్‌షాపులు పెడితే.. బెల్ట్ తీస్తా
- ఈదుపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- దీపం-2 పథకం లాంఛనంగా ప్రారంభం
- లబ్ధిదారులకు స్వయంగా పింఛను అందించిన సీఎం



శ్రీకాకుళం/ఈదుపురం (చైతన్య రథం): మూలపేట పోర్టు ఏర్పాటు తర్వాత ఇదే ప్రాంతంలో పదివేల కోట్ల రూపాయలతో పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఈదుపురం గ్రామంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈదుపురంలో శాంతమ్మ గృహానికి వెళ్లి గ్యాస్ స్టవ్ వెలిగించి టీ చేసి ఇచ్చానని సీఎం చంద్రబాబు సంతోషంగా ప్రకటించారు.

గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చానని, మళ్లీ తన ప్రభుత్వ హయాంలోనే ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్టు లబ్ధిదారులు, మహిళలు చెప్తుంటే.. ఆనందంతో గుండె నిండిపోయిందని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో గ్యాస్‌స్టవ్ లేని సమయంలో కట్టెలుతెచ్చి, ఆరబెట్టి.. ఇలా ఎన్నో కష్టాలు పడేవారని, ఆ కష్టాలనుంచి మహిళలకు ఉపశమనం కలిగించడానికే దీపం పథకాన్ని ప్రవేశపెట్టామని చంద్రబాబు వివరించారు. నేడు ఫోన్ చేస్తే ఇంటికే గ్యాస్ వస్తొందని అంటూ.. మేనిఫెస్టోలో చెప్పినవిధంగా అన్ని హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. ప్రతీ ఇంటా ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించింది నందమూరి తారక రామారావని, ఐటి ఉద్యోగాలు చేస్తున్నవారిలో మహిళలే అధిక జీతాలు పొందుతున్నారని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పదిమంది మహిళలు ఒక బృందంగా డ్వాక్రా సంఘాలను ప్రారంభించి.. పావలా వడ్డీ రుణాలు, రివాల్వింగ్ ఫండ్ కల్పించి సంఘాలు సాధికారత సాధించే దశగా నడిపించామన్నారు. డ్వాక్రా సంఘాల ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు వెళ్లిన ఉదంతాలను సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. మళ్లీ డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తెస్తామన్నారు. ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు సీఎం చంద్రబాబు ప్రకటించారు. గతంలో బాలికా శిశు సంరక్షణ పథకం ప్రారంభించి 7, 8, 9, 10 తరగతులు చదువుతున్న బాలికలకు ఉచితంగా సైకిల్ ఇచ్చామని గుర్తు చేస్తూ.. ఇలాంటి పథకాల వల్ల బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నార. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చేవన్నీ మహిళలు పేరునే ఇచ్చామని గుర్తు చేశారు. ఆడ పిల్లలకు సమాజంలో గౌరవం ఉండాలని, దానివలన కుటుంబానికి, గ్రామానికి మంచిపేరు వస్తుందని, ఫలితంగా సమాజం బాగుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. ఈదుపురం గ్రామంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం పూర్వ జన్మ సుకృతంగా చంద్రబాబు అభివర్ణించారు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ చూసినపుడు.. వంట సౌఖ్యం కలిగినపుడు చంద్రబాబు గుర్తుకు వస్తాడని ఛలోక్తిగా అన్నారు. తానూ గ్రామంనుంచి వచ్చిన వాడినేనని, నా తల్లి కట్టెలు పొయ్యిపైనే గతంలో వంట చేసేవారన్నారు. గతంలో ఒక ఎంఎల్ఏకి ఏడాదికి 3 గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. దేశంలో ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు మన రాష్ట్రంలోనే ఉన్నట్లు వెల్లడించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి డబ్బులు కట్టే విధానం లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతవరకు డబ్బులు కట్టి ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకున్న 48 గంటల్లోగా డబ్బులు తిరిగి వస్తాయని చెప్పారు. ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి 1671మంది అర్హులు ఉన్నారని, ఇందుకు 42 లక్షల ఖర్చవుతుందని చంద్రబాబు వివరించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రూ.4.60 కోట్లు, జిల్లాలో 122 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. రూ.35 పెన్షన్ పెట్టింది ఎన్టీఆర్ అని, రూ.70లు చేసింది తమ ప్రభుత్వమని, రూ.2000/-లు, రూ.4వేలు చేసిందీ తమ ప్రభుత్వమేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. దివ్యాంగులకు రూ.3 వేలు నుండి రూ.6 వేల రూపాయలు, కిడ్నీ బాధితులకు పదివేల రూపాయలు, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచంపై ఉన్నవారికి 15 వేల రూపాయలు, ఇలా పలు వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. ప్రజల కష్టాలు తెలుసుకున్న ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వమన్నారు. ఎవరూ లేకుండా ఒక ఆడపిల్ల ఒంటరిగావుంటే ఆ బాధేంటే తెలుస్తోందని, జానకి అనే మహిళ ఒంటరిగా ఉంటుందని ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఆమెకు గృహం లేదని చెప్పగా తక్షణమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో 90 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తైందని, పెన్షన్లు 3 నెలల వరకు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటివద్దే పెన్షన్ తీసుకోవాలని వెల్లడించారు. ఇంటికొచ్చి సీఎం పంపించారని చెప్పి సచివాలయ సిబ్బంది ఇవ్వాలన్నారు. ఎవరైనా తప్పు చేస్తే సముదాయించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మనమే తప్పులు చేస్తే ఇంకొకరికి ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. లికరకవలస గ్రామానికి చెందిన పేరాడ అమ్మన్న కేన్సర్‌తో బాధపడుతుందని తన కుమారుడు ఫ్లకార్డును ప్రదర్శించగా, సీఎం అది చూసి ఆగి విషయం తెలుసుకొని లక్షా యాభై వేల రూపాయలు అక్కడికక్కడే మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు (143 రోజులు) అయ్యిందన్నారు. రాష్ట్రానికి 10.5 లక్షల కోట్ల రూపాయలు అప్పు ఉందని చెప్పారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నా.. ఉచిత ఇసుక పాలసీ తెచ్చామన్నారు. మీ ఊరిలో ఇసుక మీరే తీసుకోవాలని, ఇసుకపై ఉన్న చార్జీలను తీసివేశామని వివరించారు. మద్యం అమ్మకాల విషయంలో కఠినంగా ఉంటామని, బెల్ట్ షాపుల నిర్వహిస్తే బెల్ట్ తీస్తానని హెచ్చరించారు. ఎంఆర్పీ రేట్లకంటే అధికంగా అమ్మకాలు జరిపితే అధిక అపరాధ రుసుం వసూలు చేస్తామని, రెండోసారీ దొరికితే లైసెన్సే రద్దు చేస్తామన్నారు. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామని హామీ ఇస్తూ.. విశాఖ స్టీల్‌ను రక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. మెగా డిఎస్సీగా 16734 పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల భూములకు రక్షణ కల్పిస్తూ.. ల్యాండ్ టైటిలింగ్ పాలసీని రద్దు చేశామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాష్ట్రంలో 84 లక్షల టన్నులు చెత్త పేరుకుందని, దీన్ని శుభ్రం చేయడానికే వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్, గీత కార్మికులు, చేతి వృత్తులు, కుల వృత్తులను ప్రోత్సహిస్తామన్నారు. 820 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు గుంతలు పూడ్చే కార్యక్రమం విజయనగరంలో నేడు ప్రారంభిస్తామన్నారు. 5500 డ్రోన్లతో షో ఏర్పాటు చేసి రికార్డులు సృష్టించామని, ఓర్వకల్లు వద్ద డ్రోన్ ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తామన్నారు. భోగాపురంవద్ద అంతర్జాతీయ విమానాశ్రయం, టెక్కలి లేదా పలాసలో విమానయానాశ్రయం ఏర్పాటు చేస్తామన్నారు. పాత గృహాల బిల్లులు క్లియర్ చేస్తున్నట్లు చెప్పారు. అర్హులందరికి ఇళ్ల స్థలాలు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఈదుపురం గ్రామంలో 95మంది కుటుంబాలకు పక్కా ఇళ్లు లేవని, గ్రామంలోని 85 సెంట్లలో కట్టించమని కలెక్టర్‌ను ఆదేశించినట్టు చెప్పారు. అర్హతగల లబ్దిదారులకు పింఛన్లు ఇస్తామని, ప్రతీ ఇంటికీ పైపులైన్ల ఏర్పాటుచేసి.. జిల్లా అంతటా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి రూ.30 కోట్లు మంజూరు చేశామని చంద్రబాబు ప్రకటించారు.

## డిసెంబరు 15న రాష్ట్రానికి ప్రత్యేక రోజు

నవంబర్ 1 అంటే అందరికీ రాష్ట్రావతరణ గుర్తుకొస్తుంది. మొన్న జరిగిన కేబినెట్‌లో -అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుపెట్టుకోవాల్సిన అవసరంపై చర్చించాం. ఆయన ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పాటైంది. ఆయన పేరుతో జిల్లా ఏర్పాటు చేసిందీ నేనేనని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నా. 1952 అక్టోబర్ 19న పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష ప్రారంభించారు. ఆ పోరాటంలో డిశంబర్ 15న ప్రాణాలు విడిచారు. దాదాపు 58 రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేసి ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఆయన మృతితో ఉద్యమం పుడితే.. తరువాత అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ప్రకటించారు. 1956లో ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ కలిపి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటైంది. 2014లో జూన్ 2న ఆంధ్రప్రదేశ్ విడిపోయింది. ఇవన్నీ కేబినెట్‌లో చర్చించాం. ఒక్కో రోజున ఒక్కో పరిణామం జరిగింది. అయితే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసిన రోజును ప్రత్యేక రోజుగా గుర్తించి నిర్వహించేందుకు నిర్ణయించాం' అని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పొట్టి శ్రీరాములు చనిపోయిన డిసెంబరు 15 చరిత్రలో ముఖ్యమైన రోజని, ఆయన ప్రాణ త్యాగం చేసిన రోజును, ఆయన త్యాగాన్ని గుర్తు పెట్టుకుని గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీ విషయంలో చరిత్రలో అనేక మార్పులు జరిగాయి. అయితే చరిత్ర గుర్తుపెట్టుకుంటూనే చరిత్ర సృష్టించిన త్యాగధనులను గౌరవిస్తాం. ఆ విషయంలో ఎప్పుడూ ముందుంటామని సీఎం చంద్రబాబు అన్నారు.

కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పౌర సరఫరాల శాఖ ఎండి వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష, కూన రవికుమార్, నడికుదిటి ఈశ్వరరావు, బగ్గు రమణమూర్తి, నిమ్మక జయకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, చౌదరి ధనలక్ష్మి, జెసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ప్రగతిపథంలో శ్రీకాకుళం

- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ
- ప్రజాప్రతినిధులు, అధికారులతో శాఖలవారీ సమీక్ష



శ్రీకాకుళం (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లాను అన్నివిధాలా అభివృద్ధిపథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఇందుకు జిల్లా యంత్రాంగం, అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి తాగునీరు, విద్యుత్, గ్యాస్, మరుగు దొడ్లు, గృహస్థలం, గృహ నిర్మాణం ఉండాలని, ఆ దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. వాటితో పాటు విద్య, వైద్యం, రోడ్లు, వీధిదీపాలు, కాలువలు వంటి అవసరాలనూ దృష్టిలో ఉంచుకోవాలని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం తెలిపారు. ఇందుకు అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. గత తమ ప్రభుత్వంలో చెత్తను రిక్షా ద్వారా కలెక్ట్ చేసి, రీసైకిల్ చేయడం జరిగేదన్నారు. దాన్ని నిర్వీర్యం చేసి.. రాష్ట్రంలో చెత్త పేరుకుపోయేలా చేశారని గత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీటిని ప్రతి ఇంటికీ అందించే కేంద్ర ప్రభుత్వ పథకాన్నీ నిర్వీర్యం చేసారన్నారు. ప్రస్తుతం ఈ పథకాన్ని పక్కాగా అమలుచేస్తూ ప్రతి ఇంటికి తాగునీరు అందించనున్నట్టు సీఎం తెలిపారు. ఇందుకు అందుబాటులోవున్న నీటివనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న ఆరు మాసాల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలని ఆదేశించారు.

గత ప్రభుత్వం లేనిపోని పనులు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని, ఐదేళ్ల పాలనలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటికోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చేందుకు విజయనగరం జిల్లాలో నవంబర్ 2న పనులు ప్రారంభించి, రాష్ట్రంలో గుంతలులేని రహదారులుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడిందని, గత ప్రభుత్వం నిర్వాకం వలన మరింత వెనుకబడిందన్నారు. ఇప్పటికైనా ప్రతి ప్రభుత్వ శాఖలు పనుల పురోగతికి చర్యలు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక అమ్మకాల్లో భారీ అక్రమాలు జరిగాయాని, వ్యక్తిగత ప్రాధాన్యత తప్ప, ప్రజా ప్రయోజనం గురించి ఆలోచన చేయలేదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మంచి చేసేలా ఉండాలన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చాక ఇసుకను పూర్తిగా ఉచితం చేశామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. గతంలో లిక్కర్‌పై దోపిడీ జరిగిందని, ఆ విధాన్ని గాడిలోకి తెచ్చామన్నారు. అయితే సంబంధిత యంత్రాంగం బెల్ట్‌షాపులు లేకుండా, అధిక ధరలకు విక్రయించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక, మద్యం విషయంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే, బాధ్యులను జైలుకు పంపేందుకు వెనుకాడబోమన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీలివ్వడం జరిగిందని, వాటి అమలుకు అందరూ సహకరించి స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతీ ఇంటికి ఒక ఐటీ ప్రతినిధి ఉండాలని, అలాగే ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని సీఎం ఆకాంక్షించారు. వ్యవసాయ, పరిశ్రమలువంటి వాటిలో పురోగతి ఉంటుందని, తద్వారా అభివృద్ధి, రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుందన్నారు. ఇందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు. ఒక శాతం గ్రోత్ అంటే దాదాపు 16వేల కోట్లు ఉంటుందని, అందుకే స్వర్ణాంధ్ర విజన్ -2047 పేరిట ప్రతి ఏడాది 15 శాతం వృద్ధి ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయమని చెప్పినట్లు తెలిపారు. అదే జరిగితే ఆర్థిక వృద్ధిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ టాప్‌లో ఉంటుందన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం మారిందని, ఎంత కష్టపడి పనిచేశామని కాకుండా, ఎంత స్మార్ట్‌గా పనిచేసామన్నదే ముఖ్యమని చంద్రబాబు అన్నారు. ఉపాధి, వ్యవసాయం, ఉద్యానవనం తదితరమైనవి మెరుగుపరచడం ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధించాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జీరో పావర్టీ, పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్, పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టిసిపేషన్ వంటివి ప్రోత్సహించడం ద్వారా అభివృద్ధి జరుగుతుందన్నారు. వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించాలని, జిల్లాలో వంశధార.. బహుదా నదులను అనుసంధానిస్తే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. వాటర్ కన్జర్వేషన్‌పై ప్రత్యేకత సాధించాలని, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ చేయాలన్నారు. దీపం-2 ద్వారా అర్హులకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసే కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టామన్నారు. 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత దేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ మెదటి స్థానంలో నిలుస్తుందన్నారు.

జిల్లాలో కొన్ని అధిక ప్రాధాన్యత అంశాలు చేపడతామని హామీ ఇచ్చారు. అందులో రూ 4,360 కోట్లతో మూలపేట పోర్ట్ అక్టోబర్ 2025 నాటికి పూర్తి చేస్తామన్నారు. మూలపేట నుంచి భోగాపురం వరకు బీచ్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఇరిగేషన్ అభివృద్ధిలో బహుద నుంచి పెన్నా వరకు పనులు, నేటికి పూర్తైన ఇరిగేషన్ పనులపై సమీక్షించారు.

వంశధార ఎడమ కాలువ పనులు చేపట్టవలసి ఉందని, దానికి సంబంధించిన అనుమతులు ఇప్పించాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరగా ప్రాధాన్యత క్రమంలో అందుకు కావలసిన చర్యలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ శివారు గ్రామానికి సాగునీరు అందటం లేదని, అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని కోరారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ నారాయణపురం శివారు భూములకు నీరందటం లేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. మడ్డువలస పనులపై ఇరిగేషన్ ఎస్ఈని సీఎం ఆరా తీయగా.. నిధులు, చేపట్టిన పనుల వివరాలు వెల్లడించారు.

శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్‌పై జరిపిన సమీక్షలో పలువురు కార్పొరేషన్ అభివృద్ధికి పలు సూచనలు అందజేయగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అంచలంచాలుగా పనులు పురోగతికి చర్యలు చేపట్టాలన్నారు. కోడి రామమూర్తి స్టేడియం పనులు పురోగతి లేదని, అలాగే ఆముదాలవలస రోడ్డు పనుల మందకొడిగా జరుగుతున్నాయని పలువురు తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులు నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని సీఎ హెచ్చరించారు. అరసవిల్లి దేవాలయానికి సంబంధించిన సమావేశంలో సుందరీకరణ, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.100 కోట్లు ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం మాట్లాడుతూ నాగావళి బ్యూటిఫికేషన్, ఇంటిగ్రేషన్ కలెక్టరేట్, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రయివేట్ హొటల్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అందుకు కావలసిన స్థల పరిశీలన చేయాలన్నారు.

ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ కేంద్రాలపై సమీక్షించగా డిసిహెచ్ఎస్ మాట్లాడుతూ ఉద్దానం ఏరియాలో 18 పీహెచ్సీలు, 5 యూపీహెచ్ఎస్‌లు, 6 సీహెచ్‌సీలు ఉన్నాయన్నారు. డయాలసిస్ కేంద్రం బాగా నడుస్తుందని వివరించారు.

గృహ నిర్మాణాలపై జరిపిన సమీక్షలో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు మాట్లాడుతూ చాలామంది లబ్దిదారులకు గృహ నిర్మాణ బిల్లులు అందలేదన్నారు. సీఎం మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థకు సంబంధించి రాష్ట్రంలో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిపై చర్యలు చేపడతామన్నారు.

వైన్స్ షాపులు నిర్వహణపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించుకూడదని, షాపులు నిర్వహిస్తున్న వారిపై పెనాల్టీ వేయడమే కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. అమలులో యంత్రాగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇసుక విధానం అమలుపై అక్రమాలు చేపడితే పిడి యాక్ట్ అమలు చేస్తామన్నారు. మూలపేటలో ఇండస్ట్రీలు, ఫార్మసీ ఇండస్ట్రీస్ వస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్కర్ పుండ్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో చేపట్టబోయే ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించారు.

సమావేశంలో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమలు, ఎన్ఆర్ఐ సాధికారిత మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, వేపాడ చిరంజీవి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, ఎన్ ఈశ్వరరావు, గౌతు శిరీష, బెందాళం అశోక్, మామిడి గోవిందరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబు పేరే పెద్ద బ్రాండ్

- ఆ పేరు చెప్పగానే దిగ్గజ కంపెనీల రెడ్‌కార్పెట్ స్వాగతం
- ఆ బ్రాండ్‌తోనే ఫార్చ్యూన్ 500 కంపెనీలతో చర్చలు జరిపా
- తెలుగువాడి ఆత్మగౌరవం ఎన్టీఆర్
- ఆయన ఆశయాలతో ముందుకెళ్తాం
- ఏపీలో పెట్టుబడులు పెట్టండి... మీకు అండగా నిలిచే బాధ్యత నాది
- అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి నారా లోకేష్ పిలుపు



అట్లాంటా (యుఎస్ఎ): ఈరోజు ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తున్నదంటే అందుకు కారణం చంద్ర బాబునాయుడు.. ఐటీ మంత్రిగా టాటా చైర్మన్ చంద్ర శేఖరన్‌తో కేవలం 90నిమిషాలు చర్చించి టీసీఎస్‌ను రాష్ట్రానికి రప్పించగలిగానంటే దానికి కారణం చంద్ర బాబునాయుడు.. కేవలం ఒక్క మెయిల్ సందేశంతో దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల అపాయింట్‌మెంట్ ఇచ్చారని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యాన అమెరికాలోని అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి పూలవర్షం కురిపించి ఎన్ఆర్ఐ టీడీపీ కార్య కర్తలు అభిమానం చాటుకున్నారు. జోహార్ అన్న ఎన్టీ ఆర్ అంటూ నినాదాలు చేశారు. తర్వాత జరిగిన సభ లో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారం రోజుల అమెరికా పర్యటనలో నేను ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా చంద్రబాబు పేరు చెప్పగానే రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలికారు. అదీ ఈ రోజు మనకున్న చంద్ర బాబు బ్రాండ్ ఇమేజ్. ఆ బ్రాండ్ తోనే నేను ఫార్చ్యూన్ 500కంపెనీలకు వెళ్లి పెట్టుబడులు పెట్టాలని కోరాను. ఏపీలో తీసుకువచ్చే సంస్కరణల కోసం ఈ రోజు దేశ మంతా ఆసక్తిగా మనవైపు చూస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

ఈ రోజు తెలుగు వారు తలెత్తుకొని తిరుగుతున్నా రంటే దానికి కారణం అన్న ఎన్టీఆర్. పార్టీని స్థాపించిన 9 నెలల్లో అధికారంలోకి తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మగౌరవం పేరు చెబితే గుర్తుకువచ్చేది స్వర్గీయ విశ్వ విఖ్యాత నందమూరి తారకరామారావు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన ఏ ఆశయాల కోసం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలతోనే పార్టీని ముందుకు తీసుకెళుతున్నాం. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు టీడీపీకి సొంతం. గత ప్రభుత్వంలో చేయని తప్పుకు చంద్రబాబుని జైలులో బంధించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎన్ఆర్ఐలతో సహా ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా... రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది. ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని బ్రాహ్మణి ప్రశ్నించింది. హైదరాబాద్‌లో చంద్రబాబుకు మద్దతుగా జరిగిన గ్రాటిట్యూడ్ సభకు 45వేలమంది హాజరు కావడం చూశాక, బ్రాహ్మణి మళ్లీ ఆ విషయం గురించి మాట్లాడలేదు. సైకోతో పోరాడేందుకు ప్రజలు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చిందని మంత్రి లోకేష్ తెలిపారు.

### మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్

వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్‌ని కలిసాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు, కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎం.ఆర్.ఐ లు అనే అనుకుంటా. ఎం.ఆర్.ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా, అమలాపురంలో ఉన్నానా అనే సందేహం వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అనే కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చుపెడుతున్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో 2 లక్షలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారు. చరిత్రలో ఎప్పుడూ రాని విధంగా ఈసారి కూటమి అభ్యర్థులకు మెజారిటీలు వచ్చాయి. 92 శాతం సీట్లు ఇచ్చారు. మంగళగిరి ప్రజలు నన్ను 91 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారు. రాష్ట్ర ప్రజలంతా సైకోని తరిమికొట్టాలని కంకణం కట్టుకోవడం వల్లే ఇంతటి ఘనవిజయం సాధ్యమైంది. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయి. ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిదీ అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### ప్రతి తెలుగువాడు పారిశ్రామికవేత్త కావాలి

తెలుగువారు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నది చంద్రబాబు ఆశయం. ఏపీఎన్ఆర్టీ ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు స్కిల్ శిక్షణ ఇస్తాం. ప్రతి తెలుగువాడు ఒక పారిశ్రామికవేత్త కావాలి. అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం తెలుగువారిదే. ఎన్ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలచే బాధ్యత నాది. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు సంస్కరణలు తేవాల్సి ఉంది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం. ఇచ్చిన మాట ప్రకారం యువతకు ఉద్యోగాలిస్తేనే మనం మళ్లీ ప్రజాక్షేత్రంలో నిలబడతాం. ఇందుకు ఎన్ఆర్ఐలు తమ వంతు సహకారం అందించాలి. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి సైకోకి ఐదేళ్లు పట్టింది. చంద్రబాబు మూడు వేల రూపాయల పెన్షన్‌ను ఒకే ఒక్క సంతకంతో నాలుగు వేలు చేసారు. వైసీపీ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా వెయ్యలేదు. మనం 16,500 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నాం. సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ. దీపావళి సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు గ్యాస్ సిలిండర్ ఉచితంగా ఇస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.








# త్వరలోనే రెడ్‌బుక్ మూడో చాప్టర్

- దాని అమల్లో తగ్గేదే లేదు
- తప్పుచేసిన వారిని వదలబోం
- టీడీపీ క్యాడర్‌ను ఇబ్బంది పెట్టిన వారికి సినిమా చూపించే బాధ్యత నాది
- ఎన్ఆర్ఐలు కూడా సైకో బాధితులే
- అమెరికాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో లోకేష్ స్పష్టీకరణ



అట్లాంటా (యుఎస్ఏ): రెడ్ బుక్ మూడో చాప్టర్ త్వరలోనే ఓపెన్ చేస్తామని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ అధ్వర్యాన అమెరికాలోని అట్లాంటా నగరం సమీపంలోని కుమ్మింగ్‌లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ రెడ్‌బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది.. రెండోది ఓపెన్ అయింది.. మూడో చాప్టర్ గురించి గుడివాడ, గన్నవరం ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావుని అడగండి.. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నామని ఉద్ఘాటించారు. పద్ధతి ప్రకారం రెడ్‌బుక్ అమలుచేస్తాం. నేను తగ్గేదే లేదు, పార్టీ కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారికి సినిమా చూపే బాధ్యత లోకేష్‌ది. ఎన్నికల్లో ప్రజలే వారి కుర్చీలు మడతపెట్టారు. చంద్రబాబు తలుచుకుంటే వాళ్లను లోపల వేయడం 2 నిమిషాల పని. చేయని తప్పుకు 53 రోజులు జైలుశిక్ష అనుభవించిన ఆయనకు బాధ ఉండదా? ప్రజలు మనకు అఖండ విజయాన్ని ఇచ్చినందుకు హుందాతనంగా, గౌరవంగా ఉండి ప్రజల కోసం పనిచేయాలి. గాడితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టాల్సిన గురుతర బాధ్యత మాపై ఉంది. మేం కూడా మనుషులమే. విశాలమైన వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి, అంతమాత్రాన అలిగి పడుకోవద్దు. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

**ఎన్ఆర్ఐలనూ ఇబ్బంది పెట్టారు**

ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనమైంది. ఎన్ఆర్ఐలు కూడా సైకో బాధితులే. కాలిఫోర్నియాలో ఒక వ్యక్తి రూ.500 కోట్లు అమరావతిలో పెట్టుబడి పెట్టారు. వైసీపీ వచ్చాక విజిలెన్స్ వాళ్లను పంపి ఇబ్బందులు పెట్టారు. అడుగడుగునా అవమానించారు, అయినా ఆయన ధైర్యంగా నిలబడ్డారు. నేను కూడా గత ప్రభుత్వంలో బాధితుడ్నే. నేను యువగళం పాదయాత్ర చేస్తుంటే జీఓ 1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు. ఆ జీఓను మడతపెట్టి జేబులో పెట్టుకోమని చెప్పాను. పాదయాత్రలో మాట్లాడుతుంటే నా స్టూల్, మైక్ లాగేశారు. అడుగడుగునా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో నాకు అండగా నిలచింది టీడీపీ కార్యకర్తలు. ఆ రోజే ఎర్ర బుక్కు గురించి చెప్పా ఇప్పుడు జగన్ గుడ్ బుక్ తెరుస్తాడంట, వోట్ బుక్ చదవడమే రాదు, గుడ్ బుక్‌లో ఏం రాస్తారు? గత ఐదేళ్ల అరాచక పాలనలో పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఇప్పుడు పెట్టుబడులు తెచ్చే బాధ్యత కూడా తనపైనే ఉందని మంత్రి లోకేష్ అన్నారు.



ఆకాశమంత ఎత్తుకు

## ఎన్టీఆర్ గౌరవం

**- లోకేష్‌కు భువనమ్మ అభినందనలు**

అమరావతి (చైతన్యరథం): అమెరికాలోని అట్లాంటా వేదికగా దివంగత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ఆయన గౌరవాన్ని, వారసత్వాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లారంటూ మంత్రి లోకేష్‌ను ఆయన మాతృమూర్తి భువనేశ్వరి అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరినీ ఒక్కటిగా కలిపి ఉంచుతున్న ఎన్టీఆర్ ఆచరించిన విలువలు, బోధించిన సిద్ధాంతాలను మరోసారి స్ఫురణకు తెచ్చారని కొనియాడారు. తన తండ్రి ఎన్టీఆర్‌కు ఇంత అద్భుత రూపంలో నివాళు లర్పించిన అట్లాంటా తెలుగు సమాజానికి ఎక్స్ వేదికగా భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవ, సంక్షేమ పథకాల పట్ల ఎన్టీఆర్ నిబద్ధత, సామాజిక న్యాయం అమలులో ఆయన చిత్తశుద్ధి మనకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని భువనేశ్వరి పేర్కొన్నారు.

# తెలుగుజాతిపై చెరగని సంతకం ఎన్టీఆర్



- తెలుగువారు ఉన్నంత కాలం చరిత్ర పుటల్లో ఎన్టీఆర్ పేరు
- ఎన్టీఆర్ ఆస్తిలో వాటా ఇస్తే... జగన్ తల్లి, చెల్లిని రోడ్డుకీడ్చారు
- రాష్ట్రాభివృద్ధి కోసం బాబు, లోకేష్‌లకు అండగా నిలవాలి
- అట్లాంటా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో టీడీపీ ఎమ్మెల్యేలు

అట్లాంటా(యుఎస్ఏ): తెలుగుజాతిలో ఎన్టీఆర్ అంతటి పేరుప్రఖ్యాతులు గడించిన నేత మరొకరు లేరు.. తెలుగుజాతి ఉన్నంతకాలం ఆయనపేరు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలుస్తుందని గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము అన్నారు. అమెరికాలో అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో రాము మాట్లాడుతూ...రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ అవిశ్రాంతంగా కష్టపడుతున్నారు, ఎన్ఆర్ఐలంతా వారి ప్రయత్నాలకు అండగా నిలవాలని కోరారు. మంత్రి లోకేష్ పెట్టుబడుల కోసం ఒకేరోజు పదుల సంఖ్యలో ఇన్వెస్టర్లతో మాట్లాడుతున్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్ ఆశాకిరణం లోకేష్. ఆయన పార్టీని సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తారు. ఐదేళ్లు పడిన కష్టం మర్చిపోయేలా ఈ రోజు అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరిగింది. లోకేష్ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందని రాము అన్నారు.

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ... భారతదేశ రాజకీయవేత్తల్లో స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత విద్యాసంస్థలో చదివి రాజకీయాల్లోకి వచ్చిన ఏకైక నేత నారా లోకేష్ అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంలో లోకేష్ పాత్ర ఉంది. ఐదేళ్ల పాలనలో జగన్ ఖజానా ఖాళీ చేశారు. ఎన్ఆర్ఐలు వారి నియోజకవర్గాలకు వెళ్లినపుడు ఎమ్మెల్యేలతో కలిసి నియోజకవర్గాల్లో తిరిగి, సమస్యల పరిష్కారానికి మీవంతు సహకారం అందించాలని కోరారు.

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... 60ఏళ్ల వయసులో ప్రాంతీయ పార్టీ స్థాపించిన 9 నెలల్లో అధికారంలో తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలు ఈనాటి పాలకులకు ఆదర్శంగా ఉన్నాయి. అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 2రూపాయల కిలో బియ్యం పథకాన్ని తీసేసే సాహసం ఏ ప్రభుత్వం చేయలేదు. భారత్, ఏపీ ఆర్థిక వ్యవస్థలో ఎన్ఆర్ఐలది కీలకపాత్ర. ఏపీ రాజధాని అమరావతిలో పెట్టుబడిలో పెట్టండి. మహిళలకు ఆస్తిలో సమానహక్కు చట్టాన్ని తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. దురదృష్టవశాత్తు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ చట్టాన్ని గౌరవించడం లేదు. తల్లి, చెల్లికి అన్యాయం చేసి రోడ్డుకీడ్చారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యం కోసం పనిచేస్తున్న చంద్రబాబు, లోకేష్ లకు అండగా నిలవాలని కోరారు.

నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ.. ఇక్కడ ఎన్ఆర్ఐల ఉత్సాహం చూస్తే ఏపీలో ఉన్నట్లుగానే ఉందన్నారు. 164 సీట్లతో ఘన విజయం వెనుక లోకేష్ కీలకపాత్ర ఉంది. రాష్ట్ర భవిష్యత్తును, టీడీపీని కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఎండనకా, వాననకా పాదయాత్ర చేశారు. గతంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా ఏ మంత్రి చేయని విధంగా 25 వేల కి.మీ.ల సీసీ రోడ్లు వేశారు. వేలాది గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేశారు. లోకేష్ నేతృత్వంలో పార్టీ భవిష్యత్తు బాగుంటుంది. ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అన్న ఎన్టీఆర్ టీడీపీ పెట్టిన తర్వాతే తెలుగువారికి ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చింది. రానున్న రోజుల్లో రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

యుఎస్ఏ ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు కోమటి జయరాం మాట్లాడుతూ... అన్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత వరకు అన్న ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రభుత్వానికి ఎన్ఆర్ఐలంతా అండగా ఉంటాం. నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసిన ఎన్ఆర్ఐలను గుర్తించండి. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతారని విశ్వసించి వారంతా టీడీపీ విజయానికి కృషిచేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి అండగా ఉంటామని జయరాం పేర్కొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వమే..

# మెతక ప్రభుత్వం మాత్రం కాదు

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ
- రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ ఆస్తులకు రక్షణ
- దేవాదాయ ఆస్తులను కాపాడేందుకు వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలో కార్యాచరణ
- కబ్జాల చెరలో సుమారు 60 వేల ఎకరాల దేవాదాయ భూములు
- వాటిని గుర్తించి, పరిరక్షణకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి
- అధికారులకు పవన్ కళ్యాణ్ ఆదేశం



ఏలూరు (చైతన్యరథం): 'దీపం 2.0' కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. ఏలూరు జిల్లా ఐఎస్ జగన్నాథపురంలో శుక్రవారం దీపం -2 పథకం ప్రారంభానికి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ మాట్లాడుతూ ప్రజలు తమ ప్రభుత్వంపై ఎంతో భరోసా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అఖండ మెజారిటీతో అధికారంలోకి వచ్చేలా చేసి మా పై ఎంతో బాధ్యత పెట్టారు. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన దోపిడీ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. వైసీపీని ప్రజలు తరిమికొట్టినా, కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా వారి నోటుఆగడం లేదు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అయినా సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడుతాం అంటే మాత్రం చూస్తూ ఊరుకోం. మాది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని వైసీపీ నేతలు గుర్తు పెట్టుకోవాలి. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రతి విషయాన్ని గమనిస్తోంది. ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటామని పవన్ హెచ్చరించారు.

### షర్మిలకు రక్షణ కల్పిస్తాం..

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిల.. నా ప్రాణాలకు రక్షణ కావాలి. అదనంగా సెక్యూరిటీ కల్పించాలి.. అని అడిగారు. మీ అన్న రక్షణ కల్పించలేకపోయాడేమో కానీ.. మీ ప్రాణాలకు కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. ఒక బాధ్యతగల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. మీరు దరఖాస్తు చేసుకుంటే తానే స్వయంగా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే తీసుకుంటానని పవన్ తెలిపారు.

### అన్యాక్రాంతమైన ఆస్తుల జాబితా సిద్ధం చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు, ధర్మ సత్రాలకు ఉన్న ఆస్తులను రక్షించే బాధ్యతలను సమర్ధంగా నిర్వర్తించాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఆస్తి రికార్డునీ పరిశీలించి, సదరు ఆస్తుల పరిరక్షణకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సుమారుగా 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం కావడమో, ఆక్రమణకు గురి కావడమో జరిగిందని తెలుస్తోందన్నారు. అన్యాక్రాంతమైనవీ, ఆక్రమణల్లో ఉన్నవీ గుర్తించి జాబితా సిద్ధం చేసి, చట్టప్రకారం వాటిని కాపాడాలని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలోనే దేవాదాయ శాఖ ఆస్తులను కాపాడేందుకు ఒక కార్యాచరణ చేపట్టే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఐ.ఎస్.జగన్నాథపురంలో దీపం 2 పథకం ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన పవన్ కల్యాణ్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో జరుగుతున్న సుదర్శన నరసింహ ధన్వంతరి గరుడ ఆంజనేయ సుబ్రహ్మణ్య అనంత హోమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, జిల్లా ఎస్పీ కొమ్మి శివప్రతాప్, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిలతో సమావేశమయ్యారు.

### కొండ తవ్వకానికి అనుమతులు ఉన్నాయా?

ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ అధికారులతో మాట్లాడుతూ ఐ.ఎస్.జగన్నాథపురంలోని ఆలయానికి 50 ఎకరాల వరకూ భూములు ఉన్నాయి... వాటి రక్షణకు ఏ చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఉన్న కొండ తవ్వకాలు చేపట్టడంపై వివరణ అడిగారు. ఇక్కడ తవ్వకాలు చేసిన గ్రావెల్ ఏ విధంగా వినియోగించారు, తవ్వకానికి అనుమతులు ఉన్నాయా, ఉంటే నిర్దేశించిన ప్రాంతంలోనే తవ్వకాలు చేశారా? పరిధులు దాటి తవ్వారా అనేది విచారించాలని ఆదేశించారు. అటవీ, దేవాదాయ భూముల్లో కూడా ఏమైనా తవ్వకాలు చేపట్టారా అనేది కూడా పరిశీలన చేయాలని... ఇందుకోసం సంబంధిత శాఖలన్నీ కలసి విచారణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణపై దృష్టిపెట్టాలని, ఆక్రమణలో ఉన్నవెన్ని, అన్యాక్రాంతమైనవి ఎన్ని అనే వివరాలు తెలియచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు.

### సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థినులకు రక్షణ

కూటమి ప్రభుత్వం విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది. ఆడ బిడ్డలను ఇబ్బందిపెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దనీ, సామాజిక మాధ్యమాల్లోనూ, చదువుకొనే చోట, పని ప్రదేశాల్లో వారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలనీ పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు పటిష్టమైన రక్షణ చర్యలు కల్పించాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బాధ్యత తీసుకొని రక్షణ ఏర్పాట్లపై సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే విధంగా హాస్టళ్లలో బాత్రూమ్‌లు లేక ఆడబిడ్డలు ఇబ్బందిపడుతున్నారని, వాటి నిర్మాణంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల శాసనసభ్యులు పాల్గొన్నారు.



---

- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- మన్యం జిల్లాలో పథకం ప్రారంభించిన మంత్రి

# 'దీపం' మహిళలకు వరం

సాలూరు (చైతన్యరథం): దీపం-2 పథకం మహిళలకు వరం అని రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో దీపం-2 పథకం కింద 1,97,727 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తారని ఆమె చెప్పారు. దీపం-2 పథకాన్ని శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా అందజేసే కార్యక్రమానికి దీపావళి రోజున శ్రీకారం చుట్టిందని చెప్పారు. జిల్లాలో దీపం-2 పథకం అర్హులకు ఏడాదికి రూ.164 కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.



ఈ మొత్తాన్ని డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారన్నారు. ఈ పథకం పొందేందుకు ఆధార్ కార్డు నెంబరు, రేషన్ / బియ్యం కార్డు నెంబరు, ఆధార్ నెంబరుతో లింకు చేసిన బ్యాంకు ఖాతా నెంబరు, గ్యాస్ కనెక్షన్ నెంబరు ఉంటే సరిపోతుందని ఆమె వివరించారు. లబ్ధిదారుల వద్ద వివరాలు లేకపోతే ఆయా సంస్థలు, శాఖల నుండి వివరాలు పొంది నమోదు చేసుకొని ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందవచ్చని ఆమె వివరించారు.

దీపం పథకంలో భాగంగా లబ్ధిదారులు తొలుత గ్యాస్ బుక్ చేసుకుని గ్యాస్ ఏజెన్సీకి మొదట డబ్బులు చెల్లించాలని, అనంతరం ఆ పైకం మొత్తం తిరిగి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల వారికి 24 గంటలలోగాను, గ్రామీణ ప్రాంతాల వారికి 48 గంటలలోగా వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని మంత్రి తెలిపారు. మొదటిసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు లబ్ధిదారులు ఈ ఏడాది అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31వ తేదీ వరకు గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఐదు నెలల సుదీర్ఘ సమయం ఇచ్చారని, లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. నాలుగు నెలలకు ఒకసారి సిలిండర్ చొప్పున ఏడాదిలో ఉచితంగా మూడు సిలిండర్లు అందజేస్తారని ఆమె తెలిపారు. దీపం పథకం క్రింద సమస్యలు ఉంటే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్సు) లో ఫిర్యాదు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని మంత్రి చెప్పారు.

# ‘దీపం’తో లక్షల కుటుంబాలకు మేలు

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు
- నెల్లూరులో పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారాయణ
- త్వరలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం
- ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తాం



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని, గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి మరీ అందినకాడికి సుమారు 10 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు చేయడంతో ఖజానా ఖాళీ అయిపోయిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు 9వ డివిజన్‌లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. లబ్ధిపొందిన వారితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు. ఉదయం లేస్తే... రాత్రి పడుకునేవరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు. అరెస్టులు, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రి తెలిపారు. ఆ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పెంపు జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి లేకపోతే యువతకు భవిష్యత్ లేదన్నారు. పరిశ్రమలు వస్తే యువతను ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. సంక్షేమ పథకాల్లో భాగంగా పెన్షన్ల పెంచారని, అదేవిధంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామని, అదేవిధంగా ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంత మంది పిల్లలు అందరికీ రూ.15 వేలు చొప్పున అందిస్తామని, రైతులు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 74 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు. నెల్లూరులో ఆగిపోయిన పథకాలన్నింటిని పునఃప్రారంభిస్తామని చెప్పారు. ప్రధానంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామన్నారు. అదేవిధంగా పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. ఇందుకోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు.

## ఖజానా ఖాళీ అయినా 1నే పింఛన్లు

ప్రతీ నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని...రాష్ట్ర మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరం 3వ డివిజన్ దీనదయాళ్ నగర్‌లో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని... లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ప్రతీ నెలా 1వ తేదీనే రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు అందచేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన మాట తప్పకూడదని ఖజానా ఖాళీ అయినప్పటికీ సీఎం చంద్రబాబు పింఛన్‌ను రూ.1000 పెంచి అందజేస్తున్నారన్నారు.

## ఇసుకపై వైసీపీ అసత్య ఆరోపణలు

ఉచిత ఇసుక పాలసీపై వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల రూ. 4వేల నుంచి 5వేలు ఉండే ట్రాక్టర్ ఇసుక ధర..ఒక్క సారిగా రూ. 2 వేల నుంచి రూ.1500 వరకు తగ్గిందన్నారు. మొత్తం మీద ట్రాక్టర్ ఇసుక రేటు రూ. 1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గరగా ఉండే ప్రాంతాల్లో రీచ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవన్నీ ప్రజలకి తెలుసునని...వైసీపీ వాళ్లు చేస్తోన్న అసత్య ప్రచారాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. రాబోయే 10, 15 రోజుల్లో ట్రాక్టర్ ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని...ప్రజలకి ఆయన శుభవార్త చెప్పారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రెండు కళ్లు లాంటివన్నారు. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అలాంటి విజన్‌తోనే సీఎం చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా విదేశాల్లో పర్యటిస్తూ...మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

అనంతరం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీయం విజయభాస్కర్ రెడ్డితో పాటు..మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు.. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, 3వ డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమరజీవి ప్రాణత్యాగం... మన ఆంధ్రరాష్ట్రం

అమరజీవి ప్రాణత్యాగం..మన ఆంధ్ర రాష్ట్రమని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని... నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి శుక్రవారం మంత్రి నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.

# పేదల కళ్లల్లో వెలుగులే లక్ష్యంగా పెన్షన్ల పంపిణీ

- అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచాం
- రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకున్నవారు విమర్శలు చేయడం సిగ్గుచేటు
- త్వరలోనే కొత్త పెన్షన్ల మంజూరుకు శ్రీకారం
- పేదల ఆదాయం పెరగాలి.. ప్రజల జీవన ప్రమాణాలు మారాలి
- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): పేదల కళ్లల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం మచిలీపట్నం చిలకలపూడి ఐదో డివిజన్లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి పాల్గొన్న మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మంచంపై నుండి కదల్లేని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు సహా అన్ని వర్గాల పెన్షన్ దారుల కళ్లల్లో కనిపిస్తున్న సంతోషం అనిర్వచనీయం అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే నాడు ఎన్టీఆర్ పెన్షన్ల వ్యవస్థను ప్రారంభించారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 మాత్రమే ఉన్న పెన్షన్ ఏకంగా రూ.1800 పెంచి రూ.2000 చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానిదే అన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పెన్షన్‌ను రూ.3000కు పెంచుతామన్న హామీని ఐదు సంవత్సరాల పాటు నాన్చి నాన్చి.. ప్రజల్ని దగా చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రాగానే హామీ మేరకు పెన్షన్‌ను రూ.4000 చేయడమే కాకుండా ఏప్రిల్ నుండే అమలు చేశామని మంత్రి రవీంద్ర చెప్పారు.

## ఐదేళ్లలో రాష్ట్రానికి స్వర్ణయుగం

జగన్‌రెడ్డి చేసిన పాపాలు, దుర్మార్గాల కారణంగా వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టిపోయాయి. రాష్ట్రం అన్ని రకాలుగా నష్టపోయింది. వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతున్నాం. ప్రతి నెలా రూ.2700 కోట్లను పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఉద్దేశ్యపూర్వకంగా పెన్షన్లు రద్దు చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే పెన్షన్లు అమలు చేశాం. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా ప్రారంభించాం. శనివారం నుండి గుంతల రోడ్ల నుండి రాష్ట్రానికి విముక్తి కల్పించే పథకానికి శ్రీకారం చుడుతున్నాం. పంచాయతీల్లో కూడా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలను సంక్రాంతి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగాలు కల్పించాలని శ్రమిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో ఏపీకి స్వర్ణయుగం సాకారం చేస్తామని మంత్రి రవీంద్ర ఉద్ఘాటించారు.

## గత పాలకుల పాపాలే కారణం

ప్రస్తుతం విద్యుత్ రంగంలో ఎదురవుతున్న అవస్థలకు కారణం గత పాలకుల నిర్ణయాలే. రాష్ట్ర విభజన తర్వాత 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 19వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తిని సాకారం చేస్తే.. జగన్‌రెడ్డి ఐదేళ్లు విద్యుత్ ఉత్పత్తి చేయకుండా ధరలు పెంచి, కొనుగోలు చేసి దోచుకున్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యమిస్తోంది. సోలార్, విండ్, పంపింగ్ పవర్‌తోపాటుగా గ్రీన్ ఎనర్జీకి కూడా శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతల్లేకుండా చూస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు ఇబ్బందులు లేకుండా ఉత్పత్తి పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. పారిశ్రామిక పాలసీకి కూడా శ్రీకారం చుట్టాం. సామాన్యులు కూడా పరిశ్రమలు పెట్టి, పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహించాలని నిర్ణయించుకున్నాం. త్వరలోనే మచిలీపట్నంలో ఎంఎస్ఎంఈ ప్రాజెక్టు ప్రారంభించబోతున్నాం. ప్రజలపై ఎలాంటి భారం లేకుండా విద్యుత్ ఉత్పత్తి పెంచి, తద్వారా చార్జీలు కూడా తగ్గించి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లు

- నేడు సీఎం చంద్రబాబు చేతులమీదుగా పనులు
- విజయనగరం జిల్లాలో లాంఛనంగా ప్రారంభం
- రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్లతో కూడిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శనివారం విజయ నగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గంలో "గుంతల రహిత రోడ్ల" మిషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలి పారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహిత రోడ్లుగా మిషన్ మోడ్‌లో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. ఉదయం కార్యక్రమం ప్రారంభించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ మోడ్‌లో రహదారుల మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం లో రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.290 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. అలాగే రాష్ట్ర విపత్తుల నిర్వహణ నిధి నుంచి రూ.220 కోట్ల నిధులు, రహదారుల మరమ్మతులకు సంబంధించి రూ.350 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. విజయనగరం జిల్లాలో ముఖ్యమంత్రి రోడ్ల మరమ్మతుల పనులను లాంఛనంగా ప్రారంభించడం ద్వారా ఈ గుంతల రహిత రోడ్ల మిషన్ మొదలవుతోందని, శనివారం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియో జకవర్గాల్లో కూడా రోడ్ల మరమ్మతులు మొదలవుతాయన్నారు. రోడ్ల మరమ్మతులు పూర్తయిన తర్వాత సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి గుంతలు రహిత రోడ్ల సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు, ఈ కార్యక్రమం నిరంతరం అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోందని తెలిపారు.

### రోడ్ల నిర్మాణం, మరమ్మతుల్లో అత్యాధునిక విధానాలు

గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రూ.350 కోట్ల బిల్లులను తక్షణమే కాంట్రాక్టర్లకు విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా అమలవుతున్న నూతన విధానాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇం దులో భాగంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతుల్లో అధునాతన విధానాలు అవలంభిం చేందుకు ఇప్పటికే ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ, ఐఐటీ - తిరుపతి వంటి సంస్థల భాగస్వామ్యంతో పనిచేసేందుకు ఆర్ అండ్ బీ శాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి మార్గనిర్దేశ కత్వంలో దేశంలో ఇతర ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, నిర్వహణ, అభివృద్ధిలో అమలవుతున్న నూతన విధానాలను అధ్యయనం చేసేందుకు మంత్రిగా ఇటీవల గుజరాత్, అస్సాం రాష్ట్రాల్లో పర్యటించాను. అక్కడ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న రోడ్లు, రోడ్ అసెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను పరిశీలించడం జరిగింది. ఆయా విధానాలను మన రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేయడానికి ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. మరోవైపు కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు వేగవంత మయ్యాయి. ముఖ్యమంత్రితో పాటు తాను కూడా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కల వడం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలకు పరిష్కారం లభించింది. మొత్తంగా ప్రస్తుతం రాష్ట్రంలో 129 నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబంధించి 3,300 కిమీ మేర పనులు నిర్మాణంలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలో మొత్తంగా రూ.76 వేల కోట్ల ఎన్‌హెచ్ పనులు జరుగుతున్నాయి. ఇవికాకుండా రానున్న రోజు ల్లో మరో రూ.30 వేల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి ప్రజావేదిక కార్యక్రమం

### పాల్గొనే మంత్రులు, నాయకుల షెడ్యూల్ విడుదల

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నుంచి 9వ తేదీ వరకు వారంరోజుల పాటు ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, నాయకుల వివరాలకు సంబంధించి షెడ్యూల్‌ను కార్యాలయం ప్రకటించింది.

2వ తేదీన శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. అలాగే 4వ తేదీన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి పీతల సుజాత, 5వ తేదీన మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, 6వ తేదీన ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్ రెడ్డి, 7వ తేదీన మంత్రి బీసీ జనార్దనరెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎండీ షరీఫ్, 8వ తేదీన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, 9వ తేదీన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొంటారు.

## అక్రమాస్తుల దృష్టి మరల్చేందుకే పోలవరంపై విషం

- రోత పత్రికలో తప్పుడు ప్రచారం మానుకో జగన్‌రెడ్డి
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజం



గొల్లపూడి(చైతన్యరథం): చేయాల్సిన దుర్మార్గాలు చేసి తన కుటుంబ అక్రమా స్తులు,ఉత్తరాల వ్యవహారం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే జగన్‌రెడ్డి తన రోత పత్రికలో పోలవరంపై విషం చిమ్ముతు న్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో జగన్ రెడ్డిపై మండిపడ్డారు. పోలవరంపై చేసిన ట్వీట్‌లో జగన్‌రెడ్డి అడ్డంగా దొరికి పోయాడని.. ఆకాశంపై ఉమ్మేయాలను కుని ఆయన తన ముఖంపై వేసుకున్నా డని..బుద్ధి తెచ్చుకుని ఇటువంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలి కారు. 2019 ఫిబ్రవరిలో రూ.55,548 కోట్లకు చంద్రబాబు ఆమోదం తెస్తే.. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పోల వరం ప్రాజెక్టును నాశనంచేశాడు.ఐదేళ్లు నిర్లక్ష్యంచేసి డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేసి పవర్ ప్రాజెక్టు ద్వారా రావాల్సిన వేలకోట్ల ఆదాయం దెబ్బతీసి నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లా డుతున్నాడని ధ్వజమెత్తారు. ఫేజ్ 1 కింద 41.15మీటర్లు(135 అడుగుల) ఎత్తుకు నాకు డబ్బులు ఇవ్వండి అంటూ కేంద్రా నికి లెటర్లు మీద లెటర్లు రాశాడు. జగన్ రెడ్డి చేసిన ట్వీట్‌లో 5వ పేరాలో వైసీపీ ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల వల్ల ప్రాజె క్టును అందుబాటులోకి తీసుకురావడాని కి కేంద్రం ఒప్పుకుంది అని స్వయంగా ట్వీట్లోనే ఒప్పుకున్నాడు. పుడింగి లాగా ట్వీట్లు చేసి అడ్డంగా దొరికి పోయాడు. జగన్‌రెడ్డి ఆకాశం మీద ఉమ్మేయాలను కుని తన మొహం మీదే వేసుకున్నాడన్నా రు. 2019 మేలో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి కేంద్రం, నిపుణులు హెచ్చరిం చినా పట్టించుకోకుండా ఏజెన్సీని పంపిం చి జాగ్రత్తలు తీసుకోకుండా అహంకారం తో విధ్వంసానికి కారణమయ్యారన్నారు. తన బంధువు పీటర్‌ను పెట్టి ఏదో జరిగి పోయిందని దుష్ప్రచారం చేసి రివర్స్ టెండరింగ్ డ్రామా ఆడి పోలవరాన్ని నాశనం చేశాడని తెలిపారు. ఉద్దేశపూర్వ కంగా డయాఫ్రం వాల్ మీద ఈ సీఆర్ ఎఫ్ డ్యాం కట్టకుండా నిర్లక్ష్యం చేశాడు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్న సంగతి సంవ త్సరం వరకు తెలుసుకోలేని దుస్థితిలో ఉన్నాడు. ఆ తప్పులను సరిదిద్ది కూటమి ప్రభుత్వం 45.72 మీటర్ల ఎత్తులో పోల వరం కట్టేందుకు పనులు వేగవంతం చేస్తే ఓర్వలేక తప్పుడు డ్రామాలు ఆడు తున్నాడు. రూ.12,157కోట్లు మంజూరై పనులు వేగవంతమయ్యాయి.. కూటమి ప్రభుత్వం 45.72 మీటర్ల ఎత్తుతో కేంద్ర సహకారంతో ప్రాజెక్టును పూర్తిచేస్తుందని తెలిపారు. నిర్వాసితులకు రావలసిన మొత్తాన్ని కూడా చెల్లిస్తుందని చెప్పారు. ఢిల్లీ హైకోర్టులో కేంద్ర జలవనరుల శాఖ పోలవరం ప్రాజెక్టులో ఎటువంటి తప్పు, అవినీతి జరగలేదని జగన్‌రెడ్డి అధికారం లో ఉండగానే స్పష్టంగా చెప్పింది. అయి నా జగన్‌రెడ్డి ఏటీఎం అంటూ మాట్లా డుతూ తప్పుడు కూతలు, తప్పుడు ప్రచా రాలు, ఫేక్ ట్వీట్లు చేయడం మానుకోవా లని హెచ్చరించారు.

## పొట్టిశ్రీరాములు త్యాగఫలమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం



- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు

మంగళగిరి(చైతన్యరథం): పొట్టిశ్రీరాములు త్యాగఫలమే ఆంధ్రప్రదేశ్ ఆవిర్భ వించిందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ గతంలో తెలుగు వారిని మద్రాసీయు లుగా చెప్పుకునేవారన్నారు. పొట్టి శ్రీరాములు పోరాటంతో దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందన్నారు. పొట్టి శ్రీరాములు, నంద మూరి తారకరామారావు లాంటి మహనీయుల వల్ల ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు వచ్చింది..అలాంటి గొప్ప నాయకులను స్మరించుకోవడం, వారి త్యాగాన్ని భవిష్యత్తు తరాల వారికి గుర్తుచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీడీపీ జాతీ య అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తరఫున ప్రజలకు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టీడీపీ కేంద్ర కార్యాలయ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దీపం'తో లక్షలాది కుటుంబాల్లో వెలుగులు

- ఉమ్మడి రాష్ట్రంలోనే దీపం అమలు చేసిన సీఎం చంద్రబాబు
- నేడు దీపం-2తో ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు
- చిత్తూరు జిల్లాలో పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి




చిత్తూరు (చైతన్యరథం): దీపం పథకం ద్వారా లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందని చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం మధ్యాహ్నం చిత్తూరు నియోజకవర్గం గుడిపాల జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో దీపం-2 కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లాలో లాంఛనంగా పండుగ వాతావరణంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, జీడి నెల్లూరు, పూతలపట్టు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, డా. వీఎం థామస్, కలికిరి మురళీ మోహన్‌లతో కలసి మంత్రి మండిపల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మహిళలను ఉద్దేశించి మంత్రి మండిపల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే దీపావళి పర్వదినాన దీపం-2 పథకాన్ని ప్రారంభించారన్నారు. గతంలో కట్టెల పొయ్యి మీద వంటలు చేసుకొనే మహిళల కష్టాలను తొలగించేందుకు 1990లోనే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దీపం పథకం అమలు చేశారన్నారు. లక్షలాది కుటుంబాల్లో వెలుగునిచ్చిన ప్రదాత ఆయన అని కొనియాడారు. ఇప్పుడు దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.2,600 మేర లబ్ధి కలుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. సామాజిక పెన్షన్ రూ. 4000కు పెంపు, ఉచిత ఇసుక, 16, 500 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇప్పటికే అమల్లోకి వచ్చాయని, త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మంత్రి మండిపల్లి హామీ ఇచ్చారు.

చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో అనేక సంస్థలను తీసుకొని వచ్చి చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు పోర్టులు, కంపెనీలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా పేద మహిళలకు ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు ఉచిత సిలిండర్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ రాష్ట్రంలో సంక్షేమమనేది మొదలయిందే దివంగత ఎన్టీ రామారావు పాలనలో అని గుర్తు చేశారు. అదే విధంగా సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ఇతర హామీలను కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు.

గంగాధర నెల్లూరు(జీడీ నెల్లూరు) ఎమ్మెల్యే వీఎం థామస్ మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ హామీల్లో భాగమైన ఉచిత సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. సీఎం చంద్రబాబు బాటలోనే జిల్లాలోని ఎమ్మెల్యేలందరం నడిచి జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామన్నారు. జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్, లాజిస్టిక్ పార్క్, ఐటీ, ఫుడ్ ప్రోసెసింగ్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్ ఇండస్ట్రీలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు దొరబాబు, ఎ.ఎస్.మనోహర్, గాంధీ, మాజీ మేయర్ కఠారి హేమలత, జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్ఓ శంకరన్, మండల అధికారులు, నాయకులు,పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ ఆనందం వెలకట్టలేనిది!

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

అమరావతి (చైతన్య రథం): 'ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ 6 హామీల్లో ఒకటైన ఏడాదికి 3 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందించే పథకాన్ని శ్రీకాకుళం జిల్లా ఈదుపురంలో ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఉచిత వంటగ్యాస్ సిలిండర్ అందుకున్న మహిళల కళ్లలో ఆనందం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. ఈదుపురంలో ఇలా ఉచిత గ్యాస్ సిలిండర్ అందుకున్న శాంతమ్మ నేను గతంలో ప్రవేశపెట్టిన దీపం 1 స్కీమ్‌లో గ్యాస్ కనెక్షన్ అందుకున్న మహిళని తెలియడం నాకు మరింత సంతోషాన్నిచ్చింది. నేను స్వయంగా ఆ వంటగదికి వెళ్లి గ్యాస్ వెలిగించి టీ పెట్టి నా సహచరులకు ఇచ్చాను. ఉచిత వంట గ్యాస్ సిలిండర్ పథకం లబ్దిదారులకు నా శుభాకాంక్షలు. వంటగదిలో ఇక పొగ కష్టం, ఆర్థికభారం ఉండకూడదని.... ఎంతోమంది మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావాలనేదే నా ఆకాంక్ష స్త్రీమూర్తులకు, ఆడబిడ్డలకు సాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటాను. వారి సంతోషం, ఆశీర్వాదాన్ని మించింది ఏముంటుంది?'

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా వ్యక్తం చేసిన ఆనందమిది. ఈదుపురంలో దీపం-2 పథకం ప్రారంభించి.. మహిళల కళ్లలో కనిపించిన ఆనందం చూసి సంతోషంతో చేసిన ట్వీట్ సారాంశమిది.

# అమరజీవి జన్మస్థలాన్ని మెమోరియల్‌గా అభివృద్ధి చేస్తాం

- రాష్ట్రం కోసం ఆయన త్యాగనిరతి చిరస్మరణీయం
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



అమరావతి(చైతన్యరథం): అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని రాష్ట్రం ఎల్లప్పుడూ స్మరించుకుంటుందని, ఆయన జన్మస్థలాన్ని ప్రభుత్వం మెమోరియల్‌గా అభివృద్ధి చేయడం కోసం కృత నిశ్చయంతో ఉందని గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినంపై అనవసర రాద్ధాంతం చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. తెలుగు మాట్లాడే ప్రాంతాన్ని మద్రాస్ ప్రెసిడెన్సీ నుంచి విడదీయాలన్న ప్రజల ఆకాంక్షలను అమరజీవి పొట్టిశ్రీరాములు గారి దీక్ష ప్రతిబింబించింది. తెలుగువారి అభిమతం కోసం ఆయన 56 రోజులు కఠోర నిరాహార దీక్ష చేయడం చరిత్రాత్మకం. ఆయన ఆత్మ త్యాగం గుర్తుగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా 1953లో ఆంధ్ర రాష్ట్రం, అనంతరం 1956లో ఆంధ్రప్రదేశ్‌గా అవతరణ, 2014జూన్ 2న తెలంగాణ నుంచి విడిపోవడం మరువలేని సత్యాలు. పొట్టి శ్రీరాములు బలిదానాన్ని గౌరవించేలా మా కూటమి ప్రభుత్వం ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ స్మరించుకుంటుందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్తులో తరతరాలు గుర్తుంచుకునేలా ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుందనితెలిపారు.అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్న కూటమి ప్రభుత్వంపై నిత్యం నిందలు వేయడమే పనిగా ఎదురుచూసే వైసీపీ నాయకులు చరిత్రకు వక్రభాష్యాలు ఇవ్వడం తప్పనేం ఉందని మండిపడ్డారు.ఆడపడుచులకు దీపావళి కానుకగా దీపం 2.0 ప్రారంభించడాన్ని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు.గత ఐదేళ్లలో రోడ్లపై వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు.. చారెడు మట్టి కూడా వేయక రోడ్లను గోతుల మయంచేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తుందన్నారు. జగన్‌రెడ్డి సృష్టించిన విధ్వంసంనుంచి ప్రజల నుగట్టెక్కించేందుకు చంద్రబాబు ఆధ్వర్యంలో నిరంతరం ప్రగతి యజ్ఞం జరుగుతుందని ప్రతి ఒక్కరికీ హామీ ఇస్తున్నామని స్పష్టం చేశారు.

# లో గుట్టు ఆ కుటుంబానికే ఎరుక..!

- ఎక్స్‌లో టీడీపీ ఆసక్తికర పోస్ట్
- విజయమ్మ కారుతో పోస్ట్.. వైరల్‌గా మారిన వైనం

అమరావతి (చైతన్యరథం): 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తాజాగా టీడీపీ చేసిన పోస్టుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తల్లి వైఎస్ విజయమ్మ వినియోగించిన లగ్జరీ కారుకు సంబంధించిన ఓ స్టోరీతో టీడీపీ ఈ పోస్టు పెట్టింది. రెండు టైర్లు ఊడిపోయిన ఖరీదైన కారు ఫొటోను షేర్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

"రోడ్డు పక్కన దీనంగా పడి ఉన్న ఈ ఖరీదైన కారు ఎవరిదో కాదు... వందల మందిని తనకు రక్షణగా పెట్టుకుని తిరిగే లక్షల కోట్ల ఆస్తిపరుడు జగన్ మోహన్ రెడ్డి తల్లి విజయ రాజశేఖర్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనం ఇది. సరికొత్త కారు. అత్యాధునిక సెక్యూరిటీ హంగులు ఉన్న కారు. అయినప్పటికీ ఒకేసారి రెండు చక్రాలు ఊడిపోయాయి. ఇంకా నయం ఆమెకు ప్రాణాపాయం తప్పింది. ఇంత హై ఎండ్ కారు, అదీ కొత్త కారుకి ఇలా జరగడం చూసి, ముందు ఆశ్చర్యపోయి, తర్వాత మన సైకో బ్యాక్ గ్రౌండ్ తెలిసి, ఏం జరిగిందో చాలా మంది ఊహించారు.

ఇదంతా జరిగింది 2024 ఎన్నికల ముందు. 2019 ఎన్నికలకు బాబాయ్‌ని లేపేసినట్టే... ఈ ఎన్నికలకు మరో పెద్ద తలకాయను జగన్ టార్గెట్ చేస్తాడేమో అని ఏపీ ప్రజలు అనుకుంటున్న సమయంలో ఇది జరిగింది. తర్వాత ఏడాది పాటు విజయ రాజశేఖర్‌రెడ్డి అమెరికాలోనే ఉన్నారు. లోగుట్టు ఆ కుటుంబానికే ఎరుక!" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# రాష్ట్రంలో 'దీపం' అర్హులు కోటి 55 లక్షలు

- నర్సీపట్నంలో పథకం ప్రారంభ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వాలంటీర్ల సాయం లేకుండానే పింఛన్ల పంపిణీ ఒక్కరోజులోనే 98 శాతం పూర్తి
- నాలుగు నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రూ.41 కోట్లు

నర్సీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా దీపం పథకానికి కోటి 55 లక్షల మంది అర్హులను గుర్తించినట్లు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం దీపం- 2 పథకాన్ని ప్రారంభించిన అనంతరం స్పీకర్ మాట్లాడుతూ.. ఈ పథకం అమలుకు వచ్చే ఐదేళ్లలో ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.11,630 ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు 1999లోనే మహిళలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీతో దీపం పథకానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని స్పీకర్ గుర్తుచేశారు. ఎన్నికల హామీ మేరకు దీపం-2 పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి ఏడాది మూడు సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తామని, ఇది రాబోయే ఐదేళ్ల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు.

దీని కోసం తెల్లరేషన్ కార్డుతోపాటు బ్యాంక్ లింక్ కలిగిన ఖాతా, వినియోగంలో ఉన్న గ్యాస్ కనెక్షన్ నెంబర్ ఉండాలని సూచించారు. వాలంటీర్ల సాయం లేకుండానే పింఛన్ల పంపిణీ ఒక్కరోజులోనే 98శాతం పూర్తయిందని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 41 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. స్థానిక టీడీపీ నాయకులు మండల స్థాయి అధికారులతో కలిసి పనులు చురుకుగా చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ,తహసీల్దార్ రామారావు, జడ్పీటీసీ రమణమ్మ, జనసేన నియోజవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ, నానిబాబు, నందిపల్లి వెంకటరమణ, శ్రీరంగస్వామి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.




# ఉచిత గ్యాస్‌తో చంద్రబాబు మాట నిలుపుకున్నారు




- సంపద సృష్టితో హామీలు నెరవేర్చాలన్నదే ధ్యేయం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ధర్మవరంలో దీపం 2 లబ్ధిదారులకు గ్యాస్ పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల సునీత

ధర్మవరం(చైతన్యరథం): ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివక్షతకు తావు లేకుండా అర్హులైన వారందరికీ పారదర్శకంగా అందజేస్తున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ధర్మవరం హెచ్‌పీ గ్యాస్ ఆవరణలో దీపం పథకం-2 లబ్ధిదారులకు మంత్రి చేతులమీదుగా ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్‌లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్లను దీపం పథకం-2 కింద నేడు లబ్ధిదారులకు పంపి ణీ చేస్తూ హామీని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ముందుగా లబ్ధిదారులు సిలిం డర్ డబ్బును చెల్లిస్తే రెండురోజుల్లో తిరిగి వారి ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుం దన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు విధి విధానాలు వివిధ మాధ్యమాలు ద్వారా అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. అప్పు చేసి హామీలను నెరవేర్చే కంటే సంపద సృష్టించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన ఉద్దేశమన్నారు. దీపం 2 పథకం కింద ధర్మవరం నియోజకవర్గంలో 96,500 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా దీపం 2 పథకం కింద సుమారు రూ.2500 కోట్లపైనే ప్రభుత్వం సబ్సిడీ రూపంలో చెల్లించనుందని తెలిపా రు. కూటమి ప్రభుత్వం పేదల జీవితాలలో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

## గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత చంద్రబాబుదే

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్న ఇబ్బందులు గమనించి పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. సూపర్ సిక్స్‌లో భాగం గా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం ధర్మవరంలో అట్టహా సంగా ప్రారంభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.2,684 కోట్లు ఖర్చవుతోందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర రూ.876 ఉండగా.. ఇందులో కేంద్రం రూ.25 సబ్సిడీ పోను రూ.851 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. గ్యాస్ డెలివరీ అయిన 48 గంటల్లో లబ్ధిదారుల ఖాతాలోకి డబ్బు జమ అవుతుందని వివరించారు. కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేస్తే పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు రమాదేవి, ఓబులమ్మ, సరస్వతి, లలితలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జనరల్ సెక్రటరీ చిలక మధుసూదన్ రెడ్డి, హెచ్‌పీ గ్యాస్ డీలర్ గోవిందచౌదరి, ఆర్డీవో మహేష్, డీఎస్‌వో వంశీకృష్ణారెడ్డి, మండల్ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని రూ.90 లక్షలకు టోకరా

- తిరిగివ్వాలని అడిగితే బెదిరిస్తున్నారు
- మాజీమంత్రి మేరుగు నాగార్జునపై పోలీసులకు మహిళ ఫిర్యాదు

తాడేపల్లి (చైతన్యరథం): అధికారంలో ఉండగా వైసీపీ నేతలు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలపై బాధితులు ఇప్పుడు ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జునపై తాడేపల్లి పోలీసులకు తాజాగా ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఉద్యోగం ఇప్పిస్తానని రూ.90 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆ మహిళ తన ఫిర్యాదులో ఆరోపించింది. తనకు ఇవ్వాల్సిన డబ్బును అడిగితే.. విశాఖలో గిరిజన టీచర్‌ను స్లో పాయిజన్ ద్వారా చంపేశావని, నీకు అదే గతి పడుతుందని నాగార్జున వ్యక్తిగత సహాయకుడు మురళి బెదిరిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.

ఆ మహిళ స్వస్థలం విజయవాడ. శుక్రవారం ఆమె తాడేపల్లి సీఐ కల్యాణ్‌రాజును కలిసి మేరుగు నాగార్జునపై ఫిర్యాదు చేసింది. డబ్బులు ఇవ్వాలని అడిగితే బెదిరించారని వెల్లడించింది. తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరింది. తనకు రావాల్సిన రూ.90 లక్షలను ఇప్పించాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు చేసేవారి రక్షణకు చర్యలు

అమరావతి (చైతన్యరథం): ఏపీలో ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు చేసేవారికి రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకోసం ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్‌చంద్ర లడ్డాను నోడల్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిర్యాదు చేసే సదరు వ్యక్తులు నోడల్ అధికారిని సంప్రదించాల్సిందిగా ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీల్లోని ఉద్యోగుల అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసే వారికి రక్షణగా ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

# దీపం -2 పథకాన్ని ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి



అమలాపురం (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్‌లో భాగమైన దీపం-2 పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని దీపావళి పండగ సందర్భంగా శుక్రవారం ప్రారంభించడం జరిగిందని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. దీపం-2 పథకంలో భాగంగా మంత్రి గ్యాస్ పొయ్యి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పటికే వినియోగదారులు సిలిండర్లను బుక్ చేసుకుంటున్నారని, శ్రీకాకుళం జిల్లా నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీపం-2 పథకం కింద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,47,000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. 2025 మార్చి 31 వరకు మొదటి సిలిండర్ బుకింగ్‌కు అవకాశం ఉందన్నారు. సాధారణ పద్ధతిలోనే గ్యాస్ బుక్ చేసుకోవాలని, బుక్ అయినట్టు ఏజెన్సీ నుంచి మెసేజ్ వస్తుందన్నారు. అనంతరం ప్రభుత్వం నుంచి కూడా సందేశం వస్తుందని సిలిండర్ డెలివరీ సమయంలో మామూలుగానే పూర్తి సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే తదుపరి 48 గంటలలో రాయితీ సొమ్ము గ్యాస్ కనెక్షన్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. ఉచిత సిలిండర్లకు అర్హులైనవారి ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ యాక్టివ్ గా ఉండాలనీ, అలా లేకపోతే గ్యాస్ ఏజెన్సీలోనూ, లింక్ అయి ఉన్న బ్యాంకులోనూ ఈకేవైసీ చేయించుకోవాలనీ గ్యాస్ ఏజెన్సీలో ఇచ్చిన నెంబరు నుంచే సొంతంగా బుక్ చేసుకోవడం మంచిదన్నారు. ప్రస్తుతం ఉన్న ధరను సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారులు ఆ మొత్తాన్ని చెల్లించాక ప్రభుత్వం నుంచి రాయితీ రూపంలో ఆ మొత్తం బ్యాంకు ఖాతాలో పట్టణ ప్రాంతాలలో 24 గంటలు గ్రామీణ ప్రాంతాలలో 48 గంటలలో జమవుతుందన్నారు. ఈ పథకం కింద తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ వర్తిస్తుందన్నారు. ఎవరికైనా పథకం అందకపోతే సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలకుగాని, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర కార్యాలయంలోని రాష్ట్ర వినియోగదారుల సేవా కేంద్రంలోని 1967 టోల్ ఫ్రీ నంబరుకు గానీ ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ల రమణబాబు, జిల్లా పౌర సరఫరా అధికారి ఉదయ భాస్కర్, వార్డు మెంబర్లు , సత్యలక్ష్మి, వెంకటలక్ష్మి, నల్ల స్వామి, రామస్వామి, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): రావులపాలెం బస్ డిపోలో రోడ్డు రవాణా సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్‌లు శుక్రవారం ప్రారంభించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు రోడ్డు రవాణా సంస్థపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో కొన్ని నూతన బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చిందని వాటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ప్రయాణికుల ఇక్కట్లు తీర్చేందుకు రోడ్లపై గుంతలు పూడ్చేందుకు కొత్త కార్యక్రమం ప్రభుత్వం చేపట్టనుందని తెలిపారు. ఇందుకోసం 860 కోట్ల రూపాయలు వ్యయం ఖర్చు పెట్టనున్నట్లు సత్యానందరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణ రెడ్డి, గుత్తుల పట్టాభి రామయ్య, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం, తోట స్వామి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం

- ◆అర్హులైన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు
- ◆త్వరలోనే తుమ్మలపెంట రోడ్డును ప్రారంభిస్తాం
- ◆దీపం 2.0 కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల కార్యక్రమాన్ని ఆర్డీవో వంశీకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్యాస్ సిలిండర్ల వాహనాలకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సిలిండర్ అందజేసి, గ్యాస్ స్టవ్ వెలిగించి టీ పెట్టి ఎమ్మెల్యే అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎక్కువ మెజార్టీ ఇచ్చిన ఈ ఊరు సాధక బాధలు, సమస్యలు తెలుసుకోవడానికి ఈ గ్రామంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. దీపావళి సందర్భంగా దీపం 2.0 కింద ఉచిత గ్యాస్ ఇవ్వడం మహిళల పట్ల చంద్రబాబుకు ఉన్న మమకారానికి నిదర్శనం అని అన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టటానికి చంద్రబాబు ఒకవైపు నిరంతరం కృషి చేస్తూ, మరోవైపు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఉన్నారని అన్నారు. కట్టెల పొయ్యి మీద వండుకొని అనారోగ్యం పాలవకూడదని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కావలి నియోజకవర్గం లో మొత్తం 1,00,748 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. లబ్ధిదారులకు నవంబర్ నుండి మార్చి లోపు ఒక సిలిండర్, ఏప్రిల్ నుండి జులైలోపు రెండవ సిలిండర్, ఆగస్టు నుండి నంబర్ వరకు మూడో సిలిండర్ లను ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలియజేశారు. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం లబ్ధిదారులు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, స్మశానానికి, పొలానికి దారులు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తుమ్మలపెంట రోడ్డును త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రామాయపట్నం పోర్టుతో యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ తో మత్స్యకార యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. చంద్రబాబు పాలన రామ రాజ్యంను తలపిస్తుందని, వర్షాలతో చెరువులు జలకళన సంతరించుకున్నాయని అన్నారు. చిట్టచివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత నేను తీసుకుంటానని నిర్భయంగా ప్రతి ఒక్కరూ పంటలు వేసుకోవచ్చు అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఎలాంటి దరఖాస్తులు చేసుకోనవసరం లేదని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సలహాలు ఫిర్యాదులు చేయవలసినట్లయితే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు అవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, ఆర్డీవో వంశీకృష్ణ, కావలి ఎంపిడిఓ శ్రీదేవి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఏఎస్వో రవి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి మీ ఆశీస్సులు అందించండి

◆దీపం -2 పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

ఆత్మకూరు (చైతన్యరథం: పండగ వాతావరణంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళల కళ్ళల్లో ఆనందం నింపుతూ దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ కూటమి ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని, ఇప్పుడు మళ్ళీ ఏడాదికి మూడు సిలెండర్లు ఇచ్చి మహిళా పక్షపాతి చంద్రబాబు అని నిరూపించుకున్నారని ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లోగా వినియోగదారులు ఇచ్చిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామని, పట్టణంలో 23,313, జిల్లాలో 4,06,552 మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకుని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాలని కోరారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే దాట్ల

ముమ్మిడివరం (చైతన్యరథం): రాష్ట్రాన్ని చక్కదిద్దేందుకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వ అహర్నిశలు కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఉచిత గ్యాస్ పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ మరోపక్క ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి చెల్లి అశోక్ తాడి నరసింహారావు అద్దాని శ్రీనివాసరావు దొమ్మేటి రమణ కుమార్ గుద్దటి జమ్మి దూడల స్వామి నాయుడు దాట్ల బాబు చిక్కాల అంజి గొల్లపల్లి గోపి చింతలపూడి కొండబాబు మెండి కమల బొక్క రుక్మిణి కొండేటి వెంకటలక్ష్మి పెదపూడి రుక్మిణి కాశి లాజర్ సత్తి నూకరాజు గోదాసి గణేష్ కట్టా సత్తిబాబు కురసాల శివ బాబు సరిపెల్ల శ్రీనివాసరాజు తాసిల్దార్ ఎం వి సుబ్బలక్ష్మి ఎంపీడీవో తాడి వెంకటాచార్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ పి ఎస్ ఆర్ సోమయాజులు ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ త్రినాథ్ పాల్గొన్నారు.





# ఈ దీపావళి మహిళల కుటుంబాల్లో మరింత వెలుగును తీసుకొచ్చింది

◆గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు

గన్నవరం, (చైతన్యరథం): ఎన్డీయే పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని గన్నవరం నియోజక వర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు అన్నారు. శుక్రవారం దీపం-2 పథకం లో భాగంగా గన్నవరం క్యాంప్ కార్యాలయం నందు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను ఆయన నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుందన్నారు . ఈ దీపావళి ప్రతి ఇంట్లో మరింత వెలుగులు నింపిందని చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వం అర్హత కలిగిన మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనుందని తెలిపారు .గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్‌కు చెల్లించిన సొమ్ము వారి ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు . ఈ పథకం ద్వారా మహిళల కుటుంబ వ్యయాలు తగ్గుతాయని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని అభిప్రాయపడ్డారు.

